కోర్టులో విధులను బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

వేములవాడలో న్యాయవాదుల నిరసన

వేములవాడ, డిసెంబర్ 2: వేములవాడ కోర్టులో న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న నక్క దివాకర్‌పై బోయినపల్లి పోలీస్‌స్టేషన్‌లో అక్రమంగా కేసు నమోదు చేశారని, దీనిని నిరసిస్తూ న్యాయవాదులు సోమవారం వేములవాడలో కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో న్యాయవాదులపై అక్రమ కేసుల నమోదు పరిపాటిగా మారిపోయిందని, కేసు నమోదు చేసే క్రమంలో పోలీసు అధికారులు విచారణ చేయకుండా ప్రాక్టీస్ న్యాయవాదిపై అక్రమ కేసు నమోదు చేయడం దారుణమని విమర్శించారు. దివాకర్‌పై పెట్టిన కేసును వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, విద్యాసాగర్ రావు, పొత్తూరి అనిల్ కుమార్, జంగం అంజయ్య, పిల్లి మధు, నాగుల సంపత్, పార్లపెల్లి అంజయ్య, గడ్డం సత్యనారాయణ రెడ్డి, పంపరి శంకరయ్య, గుజ్జే మనోహర్, పారవెల్లి శ్రీనివాస్, బొజ్జ మహేందర్, రేగుల రాజు కుమార్, కతుబండ నర్సింగ రావు, మహేశ్, రాజశేఖర్, మల్లేశ్, శ్రీకాంత్, తహర్ పాషా, సుజాత, అన్నపూర్ణ పాల్గొన్నారు.

డిపాజిట్ చేయండి.. అధిక వడ్డీ పొందండి


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కేడీసీసీ బ్యాంక్ మేనజర్ రఘునాథ్ శర్మ

- కేడీసీసీ బ్యాంక్ మేనజర్ రఘునాథ్ శర్మ
- మామిడిపల్లిలో ప్రజలకు అవగాహన

కోనరావుపేట, డిసెంబర్ 2 : కేడీసీసీ బ్యాంకులో అధిక మొత్తంలో డిపాజిట్ చేసి, అత్యధికంగా వడ్డీ పొందాలని కోనరావుపేట కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ రఘునాథ్ శర్మ సూచించారు. మండలంలోని మామిడిపల్లిలో ప్రధాన కూడళ్లలో కాలిన డకన తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో బ్యాంక్‌కు సంబంధించి కరపత్రాలు పంచుతూ వారి సందేహాలను నివృత్తి చేశారు. ఇతర ఏ బ్యాంకుల్లో లేనటువంటి సౌకర్యాన్ని ఖాతాదారులకు కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులు, ఖాతాదారులు డిపాజిట్ చేసుకుని ఆర్థికంగా వృద్ధి చెందాలని సూచించారు. అలాగే డిపాజిట్లపై రూ.5 లక్షల వరకు డీఐసీజీసీచే ఇన్స్యూరెన్స్ భద్రత కల్పిచడం జరుగుతుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సింగిల్ విండో డైరెక్టర్ ముత్యాల కిషన్‌రెడ్డి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

తాజా మాజీ సర్పంచ్‌ల జంగ్‌సైరన్


మాట్లాడుతున్న తాజామాజీ సర్పంచ్‌లు

- జేఏసీ ఆధ్వర్యంలో కార్యాచరణ
- రేపటి నుంచి నిరసనలు

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 2 : ఎన్నికల్లో పలు వర్గాలను ప్రలోభ పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలైనా తమ పెండింగ్ బిల్లులను విడుదల చేయకపోవడంపై తాజా మాజీ సర్పంచ్‌లు జంగ్ సైరన్ మోగించారు. సోమవారం వెంకటాపూర్‌లో తాజా మాజీ సర్పంచ్‌ల ఐక్యకార్యాచరణ సంఘం సమావేశం ఏర్పాటు చేసి, ఉద్యమ కార్యాచరణను ప్రకటించారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి కర్ణాకర్ మాట్లాడుతూ ఎన్నికల్లో తమ పేరు చెప్పుకొని తమకు న్యాయం చేస్తామని హామీలిచ్చి ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలైనా బిల్లులు విడుదల చేయక పోవడం దారుణమన్నారు. పెండింగ్ బిల్లుల విడుదల కోసం ఈ నెల 4న జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర, 7న అంబేద్కర్ చౌరస్తాలో వంటావార్పు నిరసన కార్యక్రమాలుంటాయన్నారు. పెండింగ్ బిల్లులను విడుదల చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, ఉపాధ్యక్షుడు గణుప శివజ్యోతి, గౌరవాధ్యక్షుడు చాకలి రమేశ్, నాయకులు బొజ్జ మల్లేశం, లక్ష్మణ్, నర్సయ్య,సుమతి, ఎల్లం, వెంకటనర్సింహారెడ్డి, రవీందర్, శ్రీనివాస్‌రావు, సంతోష్‌రెడ్డి, రాజేశ్ ఉన్నారు.

మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలి : ఎస్పీ

తెలంగాణ చౌక్, డిసెంబర్ 2 : మహిళలు మౌనం వీడి ధైర్యంగా పోలీసుకలకు ఫిర్యాదు చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఈ మేరకు జిల్లాలో ఏడాది కాలంలో షీ టీం ఆధ్వర్యంలో నమోదైన కేసుల వివరాలను సోమవారం ప్రకటన ద్వారా వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 58 హాట్‌స్పాట్ వద్ద షీ టీం నిరంతరం నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాదిలో విద్యార్థులను వేదిస్తున్న 108 మంది ఈవిటీజర్లను పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. 110 మంది అకతాయిలకు తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించినట్లు వివరించారు. మహిళలకు భద్రత, భరోసా పూర్తి స్థాయిలో కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఏదైనా సమస్యలు ఎదురైనప్పుడు షీ టీం నంబర్ 87126-56425కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఇందిరమ్మ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

కలెక్టరేట్, డిసెంబర్ 2 : సిరిసిల్లలో అర్హులై ఉండి డబుల్ బెడ్ రూమ్ డ్రాలో రాని వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి, అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు సీపీఎం సిరిసిల్ల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం రమేశ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోడం రమణ మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ డ్రాలో రాని వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మొదటి ప్రాధాన్యతగా గుర్తించి నివేశన స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి రూ. ఐదు లక్షలు ఇవ్వాలని కలెక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎగమంటి ఎల్లారెడ్డి, సీపీఎం సిరిసిల్ల పట్టణ కార్యదర్శి అన్నల్ దాస్ గణేశ్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ, బెజిగం సురేశ్, మోర తిరుపతి, నల్ల బాలు, దాసరి రూప, గట్ల స్వప్న, బోనాల లక్ష్మి 150 మంది డబుల్ బెడ్ రూమ్ వాళ్లు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు, నిరుపేదలు

అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా
- ప్రజావాణికి 86 దరఖాస్తులు

దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, డిసెంబర్ 2 : ప్రజావాణికి వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం చేయొద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్, అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్‌తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖలకు వస్తున్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. కాగా, సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 34, ఉపాధి కల్పన శాఖకు 3, ఎంపీడీవో తంగళ్లపల్లికి 8, ఎంపీడీవో ముస్తాబాద్ కు 3, ఎంపీడీవో ఎల్లారెడ్డిపేటకు 1, ఎంపీడీవో కోనరావుపేటకు 2, ఎంపీడీవో బోయినపల్లికి 2, సిరిసిల్ల మున్సిపల్‌కు 10, డీఎంహెచ్‌వో 5, ఎస్డీసీకి 3, విద్యాశాఖకు 2, డీఆర్డీవో, డీడబ్ల్యూవో, మార్కెటింగ్, టౌన్ ప్లానింగ్, ఎస్సీ ఆఫీస్, మైన్స్, పౌర సరఫరాల శాఖ, ఆర్ అండ్ బీ, ఎంబీ ఇంట్రా, సెస్, డీఎస్ సీడీవో, కార్మిక శాఖ, జిల్లా దవాఖాన సిరిసిల్ల కార్యాలయాలకు ఒకటి చొప్పున వచ్చాయి. ఇక్కడ ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛన్ ఇప్పించాలని వినతి

తంగళ్లపల్లి మండలంలోని మండెపల్లికి చెందిన అల్గునూరి శర్వాణి తనకు దివ్యాంగుల పింఛన్ ఇప్పించాలని కలెక్టర్‌ను ప్రజావాణిలో కోరింది. తనకు 14 ఏండ్లు ఉన్నాయని 90 శాతం దివ్యాంగురాలినని తెలిపింది. సదరం సర్టిఫికెట్ కూడా ఉండగా, గ్రామ పంచాయతీలో అన్ని ధ్రువపత్రాలను గ్రామ కార్యదర్శికి సమర్పించానని తెలిపింది. ఇంత వరకు పెన్షన్ అందించడం లేదని తనకు పెన్షన్ ఇప్పించి న్యాయం చేయాలని కలెక్టర్‌ను వేడుకుంది.

అల్గునూరి శర్వాణి

సత్వర న్యాయం అందించేందుకే గ్రీవెన్స్

- ఎస్పీ అఖిల్ మహాజన్
- 18 ఫిర్యాదులు స్వీకరణ

మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, డిసెంబర్ 2 : ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై బాధితులకు సత్వర న్యాయం అందించేలా గ్రీవెన్స్ డే ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. దీనిలో భాగంగా ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఎస్పీ స్వయంగా బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు వివరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి 18 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్‌స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి, బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు, ఆస్తి తగాదాల విషయంలో చట్టప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించేలా చూడాలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థులపై కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామన్నారు. గ్రీవెన్ డే ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ అధికారులకు దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

మాట్లాడుతున్న నాయకులు

ముమ్మాటికీ కుట్రపూరిత చర్యలే

ఏఎంసీ మాజీ చైర్మన్ సుభాశ్

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 2 : బీఆర్ఎస్ నాయకుల అరెస్టులు ముమ్మాటికీ కుట్రపూరిత చర్యలేనని ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాశ్ కాంగ్రెస్ నాయకులను విమర్శించారు. సోమవారం మండలంకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రెస్‌మీట్‌లో చేసిన ఆరోపణలను తిప్పి కొడుతూ ప్రతిగా ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. ఇటీవల రేషన్ డీలర్లకు అర్ధరాత్రి అక్రమంగా నియామక పత్రాలనివ్వడంపై నిలదీసిన బీఆర్ఎస్ నాయకుడు బొల్లి రామ్మోహన్‌ను కేకే మహేందర్‌రెడ్డి టార్గెట్ చేశారన్నారు. కుట్రపూరితంగా అరెస్టు చేస్తే ప్రజా సమస్యలను ఎత్తి చూపడం ఆపేస్తామను కోవడం కాంగ్రెస్ నాయకుల మూర్ఖత్వమని కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చే దాకా వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఒక ఉద్యమ కారుడు, ప్రజల మనిషని అతడిపై వ్యక్తిగతంగా టార్గెట్ చేసి, మాట్లాడడం కాంగ్రెస్ నాయకుల అజ్ఞానానికి నిదర్శనమన్నారు. కేటీఆర్ స్థానికేతరుడని విమర్శించే వారు ప్రియాంకా గాంధీ కేరళలోని వాయనాడ్‌లో గెలిచిన విశయాన్ని సోయి తెచ్చుకుని మాట్లాడాలన్నారు. ఓ వ్యక్తి తన రాష్ట్రం కాకుండా వేరే రాష్ట్రం నుంచి పోటీ చేస్తే లేని స్థానికత, ఒకే రాష్ట్రంలో ఉన్న వ్యక్తి అదే రాష్ట్రంలో పోటీ చేస్తే ఎలా స్థానికేతరుడవుతాడో కాంగ్రెస్ నాయకుల అజ్ఞానపు వాదనలకు నిదర్శనమని చురకలంటించారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎడ్ల సందీప్, నాయకులు పందిల్ల పర్శరాములు, గడ్డం వెంకటేశ్, శివరామకృష్ణ, ఎన్గందుల నర్సయ్య, ఎడ్ల లక్ష్మణ్, దొనుకుల కల్యాణ్, బ్రహ్మాచారి, దేవేందర్, బాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రావు, విజయ్, బాలయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

పెండింగ్ డబ్బులు అందిస్తేనే కొత్త సర్వేలు చేస్తాం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమణ డిమాండ్
- ఆశలపై ఒత్తిడి చేస్తున్న అధికారులు

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమణ

కలెక్టరేట్, డిసెంబర్ 2: ఆశలకు గతంలో చేసిన లెప్రసీ, పల్స్ పోలియో, ఇతర సర్వేలకు సంబంధించిన పెండింగ్ డబ్బులు చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేయించాలని, చేస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు, జిల్లా వైద్యాధికారి వసంతరావుకు వినతిపత్రం అందించారు. కోడం రమణ, ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బదవేని మంజుల మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో అనేక సంవత్సరాలుగా ఆరోగ్య కార్యకర్తలుగా పని చేస్తూ సేవలందిస్తూ అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్న ఆశ కార్యకర్తలతో ప్రభుత్వం, అధికారులు అదనపు పనులు, సర్వేలు చేయిస్తూ పని భారం మోపుతున్నారని మండిపడ్డారు. గత 2 సంవత్సరాల లెప్రసి, పల్స్ పోలియో ఇతర సర్వేలకు సంబంధించిన పెండింగ్ డబ్బులను ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఆశలను ఒత్తిడికి గురిచేస్తే ఆందోళన పోరాటాలు చేపడతామన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, యూనియన్ జిల్లా కార్యదర్శి జయశీల, చంద్రకళ, కస్తూరి, గీత, శాంత, లావణ్య, చంద్రకళ, వరలక్ష్మి పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సన్మానించిన సంఘం సభ్యులు

రుద్రంగి, డిసెంబర్ 2 : మండలకేంద్రంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతిని రుద్రంగి లక్ష్మీనర్సింహస్వామి, రాజరాజేశ్వర మున్నూరుకాపు సంఘాల సభ్యులు సోమవారం శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో గ్రామంలో రైతుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనర్సింహస్వామి, రాజరాజేశ్వర మున్నూరుకాపు సంఘం సభ్యులతో పాటు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

బోయినపల్లి, డిసెంబర్ 2 : కార్మికులకు మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని మధ్యాహ్న భోజన కార్మికులు మండలంలో సోమవారం ఆందోళన చేసి, అధికారులకు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాక ముందు కార్మికులకు మధ్యాహ్న భోజన ఏజేన్సిలకు రూ. పది వేల జీతాన్ని చెల్లిస్తామని హామీ ఇచ్చిందని అధికారులకు ఇచ్చిన వినతిపత్రంలో తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులకు నిత్యావర సరకులు, గ్యాస్ సిలిండర్ డ్రెస్ కోడ్ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని వారు కోరారు. మధ్యాహ్న భోజన సంఘం జిల్లా కార్యదర్శి మీసం లక్ష్మణ్, నాయకులు పోచవ్వ, కవిత, ఆశోక్, రజిత, లావణ్య, మమత, కొమురయ్య, రాజవ్వ ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

కోనరావుపేట, డిసెంబర్ 2 : మండలంలోని పల్లిమక్త గ్రామంలో దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు విరాళం అందజేశారు. సుద్దాల గ్రామానికి చెందిన ఉప్పల దేవయ్య దంపతులు రూ. 26016, పొలాస అంజయ్య, రూ. 25016, పల్లిమక్త గ్రామానికి చెందిన అలిపిరి మల్లారెడ్డి రూ. 10 వేలు, పంచాయతీ కార్యదర్శి నాయిని రాజు రూ. 8 వేలు ఆలయ నిర్మాణానికి విరాళం అందించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

పాఠశాలకు ఎన్నారైల విరాళం

చందుర్తి, డిసెంబర్ 2: మండలంలోని మల్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు పొలాస శంకర్, పొలాస అంజయ్య వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ. 20 వేల నగదు విరాళం హెచ్ఎం శరత్ చంద్రకు సోమవారం అందజేశారు. పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాల కోసం డబ్బులను వినియోగించుకోవాలని తెలిపారు. శంకర్, అంజయ్యను గ్రామస్తులు అభినందించారు.

ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

వీర్నపల్లి, డిసెంబర్ 2: ఆధార్ సేవాలను సద్వినియోగం చేసుకోవాలని సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం అన్నారు. మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆధార్ నమోదు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆధార్ కేంద్రం లేక మండల ప్రజలు ఇబ్బందులు పడుతూ ఎల్లారెడ్డిపేట, సిరిసిల్లకు వెళ్లేవారని తెలిపారు. ఎంఈవో తుమ్మ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు భూత శ్రీనివాస్, నేతలు దినకర్, అరుణ్, శ్రీనివాస్ ఉన్నారు.

ఇంట్లో చోరీ

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 2 : అల్మాస్‌పూర్‌కు చెందిన లిక్కిడి పద్మ తమ బంధువులింటికి వెళ్లి మరునాడు వచ్చే సరికి చోరీ జరిగిన ఘటన సోమవారం వెలుగు చూసింది. ఎస్ఐ రమాకాంత్ అందించిన వివరాల ప్రకారం.. పద్మ ఆదివారం వీర్నపల్లి మండలం కంచర్లలోని బంధువులింటికి శుభకార్యానికి వెళ్లి తిరిగి సోమవారం ఇంటికి చేరుకుంది. ఇంటికి వేసిన తాళం పగులగొట్టి ఉండగా, బీరువాలో చూసే సరికి రూ.15 వేలు నగదు పోయినట్లు గుర్తించి ఠాణాలో ఫిర్యాదు చేసింది. అలాగే అదే గ్రామానికి చెందిన ఉచ్చిడి కిషన్‌రెడ్డి ఇంటిలో ఓ ల్యాప్‌టాప్, ట్యాబు, గడియారాలు చోరీ చేశారని, సమాచారం తెలుపగా, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రాజన్నకు పోటెత్తిన భక్తజనం

క్యూలైన్లో దర్శనం కోసం నిలబడ్డ భక్తులు

వేములవాడ టౌన్, డిసెంబర్ 2 : వేములవాడ రాజన్న దేవస్థానానికి సోమవారం భక్తులు కిటకిటలాడింది. సోమవారం స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటే మంచి జరుగుతుందని భావించిన భక్తులు వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఉదయం నుంచే భక్తులు పవిత్ర ధర్మగుండంలో స్నానాలు చేసి, స్వామివారిని దర్శించుకొని తమ ప్రీతిమొక్కైన కోడెమొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి 2 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. సుమారు 40 వేలకుపైగా భక్తులు దర్శించుకున్నారని. వివిధ ఆర్జిత సేవల ద్వారా రాజన్నకు సుమారు రూ. 24 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. పట్టణ సీఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్సై అంజయ్య బందోబస్తును ఏర్పాటు చేశారు. బుధవారం హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఆలయ ఉద్యోగులు, సిబ్బంది విధిగా హాజరుకావాలని తెలిపారు.

కోడెమొక్కు చెల్లించుకుంటున్న భక్తులు

వాహనాల తనిఖీ

ఇల్లంతకుంట, డిసెంబర్ 2 : మండలకేంద్రంలో సోమవారం ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనదారుల వద్ద లైసెన్స్, ఆర్సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్, హెల్మెట్‌తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. వాహన దారులు మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న సూచిక బోర్డులను పరిశీలిస్తూ డ్రైవ్ చేసినట్లైతే రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నవారమవుతామన్నారు. పోలీస్ సిబ్బంది ఉన్నారు.

తెర్లుమద్ది పాఠశాలలో ఫర్నీచర్ ధ్వంసం

ముస్తాబాద్, డిసెంబర్ 2 : మండలంలోని తెర్లుమద్ది ప్రాథమికోన్నత పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు తరగతి గదిలోని విద్యా సామగ్రితో పాటు నల్లాలు ధ్వంసం చేశారు. శనివారం సాయంత్రం పాఠశాల సమయం ముగిసిన అనంతరం తాళాలు వేసి, వెళ్లిన పాఠశాల సిబ్బంది.. సోమవారం ఉదయం పాఠశాలకు చేరుకున్న సమయంలో పాఠశాల తరగతి గదులు తెరచి ఉండడంతో ఉపాధ్యాయులు వెళ్లి చూడగా.. పాఠశాల గదిలోని ఫర్నీచర్, బాత్రూంలోని నల్లాలను దుండగులు ధ్వంసం చేసినట్లు గుర్తించారు. ఉపాధ్యాయులు వెంటనే స్థానికులకు, మండల విద్యాశాఖ అధికారులకు సమాచారాన్ని చేరవేశారు. పాఠశాలలో ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని విద్యాధికారి రాజిరెడ్డి తెలిపారు. పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులతో పాటు విద్యా బోధన చేసే వారిపై కూడా ఉంటుందని ప్రజల సహకారంతో ఇలాంటి సంఘటనలు పాల్పడిన వ్యక్తుల వివరాలు త్వరలో బయటపడనున్నట్లు ఆయన తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పోలీసులు చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

భూవివాదంలో అన్నదమ్ముల మధ్య ఘర్షణ

ఇద్దరిపై కేసు నమోదు

చందుర్తి, డిసెంబర్ 2 : భూ వివాదంలో అన్నదమ్ములు ఒకరిపై ఒకరు కర్రలతో దాడి చేసుకున్న సంఘటన మండలంలోని కొత్తపేటలో సోమవారం జరిగింది. పోలీసుల, గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పిట్టల శంకర్, పిట్టల లక్ష్మణ్ అన్నదమ్ముల మధ్య దారి విషయంలో గొడవ తలెత్తింది. దీంతో ఇరువురు కర్రలతో దాడి చేసుకోవడంతో శంకర్ తలకు గాయం కాగా, లక్ష్మణ్‌కు చేతికి గాయం అయింది. శంకర్‌ను కరీంనగర్ తరలించగా, లక్ష్మణ్‌ను వేములవాడలోని దవాఖానకు తరలించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 2 : ఎల్లారెడ్డిపేట 132/33 కేవీ సబ్‌స్టేషన్ మేంటెనెన్స్ పనుల కారణంగా మంగళవారం తిమ్మాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని సెస్ ఏఈ పృథ్వీ తెలిపారు. అలాగే మద్యాహ్నం 2 గంటల నుంచి 4.30 వరకు ఎల్లారెడ్డిపేట, నారాయణపూర్, రాజన్నపేట, అక్కపల్లి, కోరుట్లపేట సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

గోరంటాలలో అటవీ చట్టాలపై అవగాహన

గంభీరావుపేట, డిసెంబర్ 2 : మండలంలోని గోరంటాలలో సోమవారం ఫారెస్టు డిప్యూటీ రేంజ్ అధికారి అంజలి అటవీ చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వేసవిలో అడవుల్లో ఆకస్మాత్తుగా వ్యాపించే మంటలపై తీసుకోవాల్సిన నివారణ చర్యలు, వణ్యప్రాణిల సంరక్షణతో పాటు ఆయా అటవీ చట్టాలపై గ్రామస్తులకు డీఆర్‌వో క్లుప్తంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీట్ అధికారి రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంతో వృద్ధురాలు మృతి

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 2: వంట చేస్తున్న క్రమంలో మంటలంటుకొని గాయపడ్డ ఓ వృద్ధురాలిని సిరిసిల్ల ఏరియా హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందిన ఘటన హరిదాస్ నగర్‌లో జరిగింది. ఎస్ఐ రమాకాంత్ అందించిన వివరాల ప్రకారం.. ఆదివారం హరిదాస్‌నగర్‌కు చెందిన వట్టెల మల్లవ్వ(90) కొంత కాలంగా ఒంటరిగా ఉం